నేడు ప్రజావాణి

కుత్బుల్లాపూర్: జంట సర్కిళ్ల పరిధిలోని కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉప కమిషనర్లు మల్లయ్య, నరసింహులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎనిమిది డివిజన్లకు సంబంధించిన వివిధ కాలనీల ప్రజలు వినతి పత్రాలు ఇవ్వవచ్చని తెలిపారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

చింతల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆయా సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సీబీడీ బోయిన్‌పల్లి ఏడిఈజి శ్రీకాంత్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బోయిన్‌పల్లి సబ్ స్టేషన్ సోనీ కాంప్లెక్స్ ప్రశాంత్ నగర్ ఫీడర్ల పరిధిలో ప్రశాంత్ నగర్ శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్ గ్రీన్ వీల్స్ ఇండస్ట్రీస్ ఏరియా, ప్రాగాటూల్స్-రంగారెడ్డినగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని రంగారెడ్డినగర్, గాంధీనగర్, గురుమూర్తినగర్, గిరినగర్, ఆదర్శనగర్, ఏపీహెచ్‌బీ కాలనీ తదితర ప్రాంతాలలో విద్యుత్ ఉండదన్నారు.

◆ మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంత్‌నగర్ సబ్‌స్టేషన్ టీమ్ టెక్ ఫీడర్ పరిధిలోని వెంకటేశ్వర టెంపుల్ లైన్, నోశ్లాబ్ కంపెనీ టీంటెక్ వ్యాలీ, ప్రాగా టూల్స్ సబ్‌స్టేషన్ ఎల్ అండ్ టీ ఫీడర్ పరిధిలోని గాంధీనగర్ ఇండస్ట్రియల్ ఏరియా ఎల్అండ్‌టీ కంపెనీ, వెంకటేశ్వర సైకిటోన్ తదితర ప్రాంతాలలో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు వినియోగదారులు పారిశ్రామికవేత్తలు సహకరించాలని ఏడిఈ కోరారు.

కేలండర్ ఆవిష్కరణ

కుత్బుల్లాపూర్: జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామంలోని బీజేపీ కార్పొరేటర్ కార్యాలయంలో ఆదివారం శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన కేలండర్‌ను బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమ్మరి సంతోష్, కమ్మరి శేఖర్, లక్ష్మణ్, వీరారెడ్డి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్ పాల్గొన్నారు.

స్పెషల్ ఆఫీసర్ల నియామకం

నిజాంపేట్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ సీఎస్ రఘు ప్రసాద్, దుండిగల్ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్‌గా సీడీఎంఏ అధికారి వి.సాయినాథ్, కొంపల్లి మున్సిపాలిటీకి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్‌లోని సెక్షన్ అధికారి చంద్రమోహన్‌లను నియమించారు. సోమవారం నుంచి కార్పొరేషన్, మున్సిపాలిటీలో ప్రత్యేక అధికారుల పరిపాలన కొనసాగుతుంది.

రాజ్యాంగంపై అవగాహనకు రథయాత్ర

కూకట్‌పల్లి: రాజ్యాంగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు భారత రాజ్యాంగ ప్రచార రథయాత్రను ధర్మ సమాజ్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు. కూకట్‌పల్లి వై జంక్షన్ అంబేడ్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన యాత్ర దయార్‌గూడ, ప్రకాష్ నగర్, ఇందిరానగర్,రాజు కాలనీ, ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్, అల్వాల్‌లోని ఇంద్రానగర్, కానాజీగూడ, యాదమ్మనగర్‌లలో సాగింది. కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేష్ మహరాజ్, కోల పరశురాం, సంద్ర సునీల్ కుమార్, వెంకట్, రాజు ముదిరాజ్, శ్రీనివాస్, శ్రీకాంత్, రవి, సింగూరు పాండు, ఎడ్ల ప్రభాకర్, శ్రీనివాసులు, శ్రీనివాస్, రాజు, శ్రీరాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలోచింపజేసిన వైజ్ఞానిక ప్రదర్శన



వైజ్ఞానిక అంశాలను పరిశీలిస్తున్న అతిథులు

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ శ్రీహరి నగర్‌లోని కిడ్జి స్కూల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఆకట్టుకుంది. విద్యార్థులు థర్మోకోల్, అట్టముక్కలు వంటి ఉపయోగం లేని వస్తువులతో వివిధ ఆకృతులను తీర్చిదిద్దారు. విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ఆకృతులను తిలకించి వారి మేధాశక్తిని అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చిన్నారావు మాట్లాడుతూ... విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారానే వారి ప్రతిభను గుర్తించవచ్చని తెలిపారు. వివిధ రాష్ట్రాల్లోన్న కట్టుబొట్టు, ఆచార వ్యవహారాలు, అయోధ్య రామమందిరం అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. మాథ్స్, ఇంగ్లిష్ సబ్జెక్టులలో ఆకృతులను మరింత అందంగా తీర్చిదిద్దారని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రావణి పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్‌లో ఎమ్మెల్యే వివేకానంద్..



గణేష్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్..



ఉషోదయ టవర్స్ వద్ద సంక్షేమ సంఘం నాయకులు



జీడిమెట్ల హమాలీ అడ్డా వద్ద ..



కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్‌గౌడ్, ఉప కమిషనర్ నరసింహ..

జైహింద్

వాడవాడలా గణతంత్ర వేడుకలు..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, కాలనీ, బస్తీల్లో సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాలకు గౌరవ వందనం నిర్వహించారు. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు. జాతీయ జెండాలను చేతపట్టుకుని సందడి చేశారు.

– కుత్బుల్లాపూర్



కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్



నిజాంపేట్ : భారీ జాతీయ పతాకంతో విద్యార్థులు



గండిమైసమ్మలో తహసీల్దార్ సయ్యద్ మతిన్..



ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో..



అపురూపా కాలనీలో ..



కుత్బుల్లాపూర్ వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ..



గాజులరామారంలో..



చింతల్ బీపీఎస్ ఒలంపియాడ్ స్కూల్‌లో..



గాజులరామారంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంతరెడ్డి..



గాజులరామారం ఎస్సీఆర్ గ్లోబెల్ స్కూల్‌లో..



సూరారంలోని. ప్రెస్ క్లబ్ వద్ద ..



జీడిమెట్ల డివిజన్‌లో బీజేపీ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి..



వివేకానందనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



పద్మానగర్ ఫేజ్-1 సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



గిరినగర్ ప్రభుత్వ పాఠశాలలో ..



నిజాంపేట్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్..



సాయినగర్‌లో కార్పొరేటర్ కాసాని శిరీష..



సూరారం నార్త్ సిటీ హైస్కూల్‌లో..



నిజాంపేట్‌లో డిప్యూటీ మేయర్..



బోధి వృక్షా ఒలంపియాడ్ స్కూల్‌లో..



దూలపల్లి పీఏసీఎస్‌లో ..



కుత్బుల్లాపూర్ జలమండలి కార్యాలయంలో ..



బౌరంపేట్‌లోని ప్రణీత్‌ప్రణవ్ బ్లూమ్ విల్లాస్‌లో..

మేడ్చల్‌ను మరింత అభివృద్ధి చేసుకుందాం

- గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ గౌతమ్
- జాతీయ పతాకం ఆవిష్కరణ, పోలీసుల గౌరవ వందనం స్వీకరణ
- శివారుల్లో పారిశ్రామిక రంగానికి పెద్దపీట
- సంక్షేమం, విద్య, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యం

సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసుకుందామని జిల్లా కలెక్టర్ గౌతమ్ పిలుపునిచ్చారు. మేడ్చల్ కలెక్టరేట్ ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యంగా ప్రభుత్వం 4 సంక్షేమ పథకాలను ప్రారంభించిందని పేర్కొన్నారు.

-ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా జిల్లాలో 1075 మంది భూమిలేని కూలీలకు ఏడాదికి రూ.12 వేలను రెండు విడతల్లో అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద స్థలం ఉన్న 8,193 మందికి, స్థలం లేని 73,039 మందికి ప్రాధాన్యత క్రమంలో ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఈ ఆర్థిక సంవత్సరంలో 1,424 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.170.90 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తిలో భాగంగా 1586 మంది మహిళలకు రూ 3.71 కోట్ల రుణాలు మంజూరు చేశామని, అలాగే జవహర్‌నగర్‌లో రూ.5 కోట్ల అంచనా వ్యయంతో త్వరలోనే జిల్లా సమైక్య భవన నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.



గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

◆ గ్యాస్ పథకం రూ.500 కింద జిల్లాలో 75,071 మంది లబ్ధిదారులు ఉండగా ఇప్పటివరకు 2,06,588 సిలిండర్లు పంపిణీ చేసి వారి ఖాతాల్లో రూ. 6.57 కోట్లు జమ చేశామన్నారు.

'రాజీవ్ ఆరోగ్యశ్రీ'తో ఉచిత వైద్య సేవలు

జిల్లాలో 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' పథకం కింద రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 14,112 మంది రోగులకు సుమారు రూ. 38.51 కోట్ల విలువైన వైద్యసేవలు అందించినట్లు పేర్కొన్నారు. అలాగే మహాలక్ష్మి పథకం కింద వందలాది మంది మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు రూ.383 కోట్లు ఆదా అయినట్లు తెలిపారు.

పారిశ్రామిక రంగానికి పెద్దపీట..

జిల్లాలో రూ.15,805 కోట్ల పెట్టుబడులతో 12,774 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా, భారీ పరిశ్రమలను ఏర్పాటు చేసి 2,33,88 మందికి ఉపాధి కల్పించినట్లు తెలిపారు. 'టి-ఐడియా పథకం కింద 4,018 మంది పారిశ్రామికవేత్తలకు రూ. 469.13కోట్ల రాయితీ, 'టీ ప్రైడ్ పథకం' కింద 3,036 మంది పారిశ్రామికవేత్తలకు రూ.173.40 కోట్ల రాయితీలు మంజూరు చేశామన్నారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం కింద సూక్ష్మ పరిశ్రమలు స్థాపనకు బ్యాంకు రుణంతో కూడిన సబ్సిడీ ఇస్తున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 283 యూనిట్లకు గాను ఇప్పటివరకు 373 యూనిట్లు స్థాపనకు బ్యాంకు లోన్ మంజూరు చేశామన్నారు. టీజీ-ఐపాస్ కింద జిల్లాలో ఇప్పటి వరకు 6, 909 ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వివిధ శాఖల నుంచి 14,234 అనుమతులు ఇప్పించామన్నారు.

విద్యారంగంపై ప్రత్యేక దృష్టి..

జిల్లాలో 505 ప్రభుత్వ పాఠశాలల్లో 88,791 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. ఇందులో 286 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో రూ.12 కోట్లతో వ్యయంతో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, మరమ్మతులు చేపట్టి ఆధునీకరించినట్లు తెలిపారు. పదోతరగతిలో వంద శాతం ఉత్తీర్ణతకు 40 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు.

అల్వాల్‌లో టిమ్స్ ఆసుపత్రి

మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని అల్వాల్‌లో 1200 పడకలలో టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. అలాగే ఈసీఐఎల్‌లో కొత్తగా కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీతో సహా నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేసి తరగతులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

సంక్షేమం, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత..

జిల్లాలో సంక్షేమం వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అతి పురాతనమైన కీసరగిరి రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ప్రముఖ పర్యాటక పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్‌రెడ్డి, మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, డీఆర్‌ఓ హరిప్రియ, కలెక్టరేట్ ఏవో రాంమోహన్ రావు, పోలీసు ఉన్నతాధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రాథమిక దశలో గుర్తిస్తే కేన్సర్‌కు చెక్

అల్విన్‌కాలనీ: ప్రాణాంతక కేన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిచే నివారణ సాధ్యమేనని పలువురు వైద్యులు పేర్కొన్నారు. కూకట్‌పల్లిలోని రామ్‌దేవ్‌రావ్ హాస్పిటల్‌లో ఆదివారం మెగా కేన్సర్ స్క్రీనింగ్ హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రామ్‌దేవ్‌రామ్ ఆస్పత్రి, రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ సంయుక్తంగా మెగా కేన్సర్ స్క్రీనింగ్ హెల్త్ క్యాంపును నిర్వహించారు. నోరు, మెడ, గర్భాశయ ముఖద్వార, రొమ్ము, పొట్ట, ఉదర సంబంధిత, జీర్ణాశయ సంబంధించిన కేన్సర్, మలద్వార, కాలేయ కేన్సర్, స్త్రీ సంబంధిత, ఇతర కేన్సర్ సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో రూ. 20 వేలకు పైబడిన పరీక్షలు ఉచితంగా అందించారు. క్యాంపును డాక్టర్ శివానందరెడ్డి సతీమణి డాక్టర్ రోహిణి, మెడికల్ ఆంకాలజిస్టు, విక్రమ్‌దేవ్‌రావ్‌తో కలిసి ప్రారంభించారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఎండీ డాక్టర్ కె.కమలాకర్ మాట్లాడుతూ... కేన్సర్ వైద్యం సామాన్యులకూ అందుబాటులోకి తీసుకురావాలని యాజమాన్యం ఆలోచనను ఈ క్యాంపు ద్వారా తెలిపామన్నారు. ప్రముఖ రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ కె.లక్ష్మీ కమలాకర్ మాట్లాడుతూ... కేన్సర్‌ని ప్రాథమిక దశలోనే గుర్తించి, నిర్మూలించటానికి క్యాంపు చాలా ఉపయోగపడుతుందన్నారు. సీఈఓ డాక్టర్ యోబు, వైద్యులు ఛాయాదేవి, ఎల్.ప్రమోదిని, స్వరూప, శ్రీనివాసులు, శ్యామ్, మౌనిక, సాహితి, హేమంగి, పావని, అఖిల, సంజన, మణి, శ్రావణి, ప్రిన్సీ, ప్రశాంతి, మేరీ, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



కేన్సర్ శిబిరాన్ని ప్రారంభిస్తున్న శివానందరెడ్డి రోహిణి తదితరులు

ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటేనే సార్థకత

మోతీనగర్: ఆపదలో ఉన్న వారిని ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆదుకున్నప్పుడే జీవితానికి సార్థకత లభిస్తుందని మోతీనగర్ సీనియర్ సిటిజన్ కౌన్సెలింగ్ ఫోరం అధ్యక్షుడు డాక్టర్ ఎస్.వి.ప్రసాద్ పేర్కొన్నారు. మూసాపేట డివిజన్ కబీర్‌నగర్‌కు చెందిన సౌజన్య అనే విద్యార్థిని ఎంబీబీఎస్ మూడవ సంవత్సరం చదువుతోంది. ఆర్థికంగా వెనుకబడి ఉండటంతో ఎస్.వి. ప్రసాద్, బిజముల్ల నాగేశ్వరరావు, నలమాల్పు అంజిరెడ్డిల సౌజన్యంతో రూ. 30 వేలను ఆదివారం ఆమెకు అందజేశారు. దాత సోమేశ్వరరావు మాట్లాడుతూ... విద్య, వైద్యం కోసం ప్రతి ఒక్కరూ చేయూత అందించాలన్నారు. ప్రతి సంవత్సరం రూ. 10 వేల చొప్పున ఎంబీబీఎస్ పూర్తయ్యేంత వరకు సాయాన్ని అందజేస్తానని తెలిపారు. మరో ముగ్గురు దాతలు త్వరలో విద్యార్థినికి నగదు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సుబ్బరామయ్య, రమేష్ అయ్యంగార్, వి.ఎస్.ఎన్.శర్మ, డి.కె.గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

